# కర్నూలు | నంద్యాల వార్త

21 మే 2024 మంగళవారం, పేజీలు 4




# మండలంలో భారీ వర్షం

**నంద్యాల, మే 20,ప్రభాతవార్తప్రతినిధి :** బంగాళాఖాతము ఏర్పడిన అల్ప పీడనము ప్రబావముతో రాష్ట్రంలో పలు చోట్లు ఈదురు గాలులతో కూడిన బారీ వర్షము కురుస్తుంది. అందులో బాగంగా నంద్యాల జిల్లాలో గత నాల్గు రోజుల నుండి ఎక్కడ పడితే అక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన బారీ కుండ పోత వర్షము పడుతుంది,గత రాత్రి నంద్యాల మండలంలో కుండా పోత వర్షముకురువడముతో విద్యుత్ అంతరాయము ఏర్పడింది. అలాగే మహానంది మండలంలో కురిసిన వర్షానికి అరటి తోటలు నేలకు



ఓరిగాయి.సోమవారము జిల్లాలోని రుద్రవరము మండలంలో ఉరుములు, మెరుపులతో కూడాని కుండ పోత వర్షము కురిసింది.దీనితో అక్కడ బారీ వటవృక్షాలు నెలకు ఓరిగాయి. అలాగే విద్యుత్ స్థంబాలు విరిగి పోయాయి. చాలో చోట్ల స్థంబాలు విరిగి విద్యుత్ ట్రాన్సుఫార్మర్ల మీద పడటముతో విద్యుత్ అంతరాయము ఏర్పడింది, ఇక్కడ రెండు మూడు రోజుల పాటు విద్యుత్ రాదని అంటున్నారు ఈస్థంబాలను, ట్రాన్సుపార్మర్లను రెట్‌పై చేయాలంటే రెండు రోజులు పట్ట వచ్చని అదికారులు అంటున్నారు.వీలైనంత త్వరగా విద్యుత్‌ను పునరుద్దించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### జూన్ 4న జరగనున్న కౌంటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు

# పకడ్బందిగా చేయండి

**- జిల్లా కలెక్టరుజిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన**



**కర్నూలు న్యూసిటీ, మే 20, ప్రభాతవార్తః** జూన్ 4వ తేది జరగనున్న కౌంటింగ్‌కు సంబంధించి కౌటింగ్ హాల్‌లో చేయాల్సిన ఏర్పాట్లను పకడ్బందిగా చేయాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన సంబంధిత రిటర్నింగ్ అధికారులను అదేశించారు. సోమవారం స్థానిక రాయలసీమ యూనివర్శిటిలో స్ట్రాంగ్ లైవ్ ఫీడ్‌ను పరిశీలించిన అనంతరం ఈవిఎం యంత్రాలను భద్రపరిచిన ఇంజనీరింగ్ బ్లాక్‌ను కౌంటింగ్ హాల్‌ను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ హాల్లో ఏవిధంగా టెబుల్స్ ఏర్పాటు చేసుకుంటే సౌకర్యంగా ఉంటుందో చూసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు కలెక్టరు సూచించారు. కౌంటింగ్ హాల్‌లో ఏర్పాటు చేయనున్న టెబుల్స్, చైర్‌లను ముందుగా సంబంధిత రిటర్నింగ్ అధికారులు అంగీకరించిన అనంతరం రిటర్నింగ్ అధికారుల సమక్షంలో కౌంటింగ్ హాల్‌లో ఏర్పాటు చేయించేదిశగా చర్యలు తీసుకోవాలని, వివిప్యాట్ కౌంటింగ్ ఏవిధంగా ఏర్పాటు చేయనున్నారని విషయాన్ని రిటర్నింగ్ అధికారులకు తెలియజేసేవిధంగా వివిప్యాట్ కౌంటింగ్ బూత్ 1 మోడల్‌గా ఏర్పాటు చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు చూపించాలని ఆర్అండ్‌బి ఎస్ఈని కలెక్టరు అదేశించారు. కలెక్టరు వెంట జాయింట్ కలెక్టరు, పాణ్యం రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టరు చల్లా కల్యాణి, కర్నూలు ఆర్డీఓ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి శేషిరెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేనేజరు ఫీల్డ్ ఆఫీసర్ పాత్రతో నకిలీ బంగారుపై రుణాలు మంజూరు

**: ఏపిజిబి బ్యాంకు అధికారులు రూ.16లక్షలు స్వాహా**

**: నకిలీ గోల్డ్‌తో గోల్‌మాల్**




**పత్తికొండ,మే 20,ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గ పరిధిలో మద్దికెర మండలంలోని పెరవలి గ్రామంలో బ్యాంకు అధికారులు గోల్డ్ లోన్ రుణాలు మంజూరు కొరకు అధికారులు ప్రత్యేక పాత్ర పోషించి బినామీ ఖాతాదారులు సృష్టించుకుని బ్యాంకును స్వాహా చేసేందుకు అధికారులు సొమ్ము చేసుకునేందుకు ఇలాంటి వాటికి పాల్పడతున్నారని ఓ కాంట్రాక్టు ఉద్యోగి(గోల్డ్ అప్రైజర్) చరణ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ నేను గత నాలుగేళ్ల బ్యాంకు గోల్డ్ అప్రైజర్‌గా పనిచేస్తున్నానని కొందరు బ్యాంకులో బంగారు తాకట్టు కోసం వచ్చారు. నేను బంగారాన్ని పరిశీలించి పై అధికారులకు,మేనేజర్‌కు,ఫీల్డ్ ఆఫీసర్లకు సందేహంతో వారికి విషయం తెలుపగా వారి ప్రోత్సాహంతో రుణము మంజూరు చేయడం జరిగిందని దీనిలో నా ప్రమేయం లేదని ఆయన తెలియజేశారు.

## శ్రీశైల మల్లన్నకు సోమవారం సేవలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే20,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామి అమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అదికారులు,అర్చకస్వాములు,వేద,ఆగమ పండింతులు పాల్గోనా న్నరు.



# స్ట్రాంగు రూమ్‌ల వద్ద మూడు అంచల భద్రత

**నందా ్యల, మే 20,ప్రభాతవార్తప్రతినిధి :** ఈవీయంలు, స్ట్రాంగ్‌ల వద్ద మూడు అంచెల భద్రతతో నిరంతరబము నిఘా కెమెరాలతో భద్రతను ఏర్పాటు చేశామని జిల్లాకలెక్టరు డాక్టరుకె.శ్రీనివాసులు చెప్పారు. సోమవారము సాయంత్రము అయన స్థానిక శాంతిరాం, ఫార్మసీ, కాలేజిల, అర్‌జియం శాంతి రాం ఇంజనీరింగు కాలేజిలో స్ట్రాంగు రూమ్‌ల్లో భద్ర పరచిన ఈవీయంలను పర్యవేక్షణ నిమిత్తము ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లను పరిశీలించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ ఈఎవియంలను భద్రపరచిన ఇంజనీరింగు కళాశాలల వద్ద కేంద్ర బలగాలు అర్మి రిజర్వు సివిల పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. భద్రాతా సిబ్బందిగా ఉన్న ప్రతి ఒక్కరూ వెపన్ లేదా లాఠీలతో పర్యవేక్షిస్తు ఒడాలన్నారు. పార్లమెంటు అసెంబ్లీ నియోజక వర్గాల స్ట్రా ంగ్ రూముల డోర్‌లకు అదనపు భద్రత నిమిత్తం ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయడము జరిగిందన్నారు.కమాండు కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ నిమిత్తము వచ్చే అభ్యర్థులు లేదా రాజకీయల పార్టిల ప్రతినిదులు ప్రతి ఒక్కరు



సంబందిత రిటర్నింగ్ అదికారి గురి ంతపు కార్డుతో పాటు వ్యఇక్తగత దృదీకరణ కార్డును కూడా చేక్ చేసి అనుమతించాలని పోలీసు బందోబస్తు సిబ్బందిని అదేశించారు. అంతే కాకుండా కళాశాలలకు వెళ్లె మార్గాల్లో వాహనాలను కూడా తనికీ చేయాలన్నారు. వచ్చే వ్యక్తుల వివరాలను రిజిస్టరుల్లో నయోదు చేయాలన్నారు. ఈవీయంల భద్రత నిమిత్తం డియస్‌పిలు, సిఐలు, యస్‌ఐలు, నిరంతరం పర్యవేక్షించే విదముగా చర్యలు చేపట్టామన్నారు. విదుల్లో అలసత్వము లేకుండా పహారా వుండడంతో పాటు విశ్రాంతిలో ఉన్న సిబ్బంది కూడా అయా పరిసర ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండాలని కలెక్టరు చెప్పారు.

## ఈనెల 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్

# సప్లమెంటరీ పరీక్షలు

**నంద్యాల విద్య, మే 20, ప్రభాతవార్తః రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 24వ తేది నుంచి ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఆర్ఐఓ ఎస్వీఎస్ గురువయ్యశెట్టి, డివిఈఓ సునీతలు తెలిపారు.**

మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. 24వ తేదిన తెలుగు పరీక్ష, 25న ఇంగ్లీషు పరీక్ష, 27న మేథమెటిక్స్ పేపర్-1 మొదటి సంవత్సరం, పేపర్-2 రెండవ సంవత్సరం, బాటనీ పేపర్-1 మొదటి సంవత్సరం, పేపర్-2 రెండవ సంవత్సరం, సివిక్స్ పేపర్-1 మొదటి సంవత్సరం, పేపర్-2, రెండవ సంవత్సరం. 28న లెక్కల్ పేపర్-1బి,మొదటి, పేపర్-2బి రెండవ సంవత్సరం, జంతుశాస్త్రం పేపర్-1 మొదటి సంవత్సరం, పేపర్-2 రెండవ సంవత్సరం, హిస్టరి పేపర్-1 మొదటి సంవత్సరం, పేపర్-2 రెండవ సంవత్సరం, 29న ఫిజిక్స్ పేపర్-1 మొదటి సం.. పేపర్-2 రెండవ..ఎకనామిక్స్ పేపర్-1 మొదటి సంవత్సరం, పేపర్-2, 30వ తేది కెమిస్ట్రీ పేపర్-1, మొదటి, పేపర్-2 రెండవ సంవత్సరం, కామర్స్ పేపర్-1, పేపర్-2, సోషయాలజీ పేపర్-1, పేపర్-2, హార్ట్స్ మిజిక్ పేపర్-1, పేపర్-2, 31న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1 మొదటి సం.. పేపర్-2 రెండవ సం..లాజిక్ పేపర్-1, పేపర్-2, బైపిసి విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు మాధ్యు పేపర్-1, పేపర్-2 జూన్ 1, మోడరన్ ల్యాంగేజి పేపర్-1, పేపర్-2 జియాగ్రఫీ పేపర్-1, పేపర్-2 ఈ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏరా ్పట్లు పూర్తిచేసేందుకు వారు తెలిపారు.

# మూడేళ్ళ చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స

**- ఇన్ఫెక్షన్‌తో పాడైన కిడ్నీపై భాగం**

**- లాప్రోస్కొపీ సర్జరీతో తొలగించిన డా.మనోజ్ కుమార్**

**- కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స**



**కర్నూలు న్యూసిటీ, మే 20, ప్రభాతవార్తః** సాధారణంగా అందరికి రెండు మూత్రపిండాలే ఉంటాయి కానీ, కర్నూలు జిల్లాకు చెందిన మూడేళ్ళ బాలికకు అత్యంత అరుదైన సమస్య ఏర్పడింది. కర్నూలు కిమ్స్ అసుపత్రికి చెందిన యూరాలజి విభాగాధిపది సీనియర్ కన్సల్టెంట్, యూరాలజిస్టు, అంద్రాలజిస్టు, సంతాన సాఫల్య నిపుణుడు, లాప్రోస్కోపిక్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.వై మనోజ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మూడు సంవత్సరాలు వయసున్న ఈ చిన్నారికి అత్యంత అరుదైన సమస్య వచ్చింది. ఎడమవైపు మూత్రపిండాలు రెండుగా విడిపోయి ఒకదానిపై ఒకటి చేరింది. పైన ఉన్న మూత్రపిండం మాములుగా 15శాతం పనిచేస్తుంది. అందులో కూడ తీవ్రమైన ఇన్ఫక్షన్ ఏర్పడింది. దాని వల్ల ఆమెకు పదే పదే జ్వరం రావడం, దుస్తుల్లోనే మూత్ర విసర్జన అవుతుండడంతో తల్లిదండ్రులు మొదట చిన్న ఆసుపత్రుల్లో చూపించి అక ్కడ ఫలితం లేకపోవడంతో కర్నూలు కిమ్స్ అసుపత్రికి తరలించారు. ఈపరిస్థిలన్ని గమనించిన తర్వాత చిన్నారికి పైభాగంలో పాడైన మూత్రపిండాన్ని తీసేయాల్సి ఉంటుందని తేల్చాం. అయితే పాప వయసు కేవలం మూడు సంవత్సరాలే కావడంతో లాప్రోస్కోపిక్ పద్దతిలో శస్త్ర చికిత్స చేయాలని నిర్ణయించాం. కేవలం రెండు చిన్న చిన్న రంధ్రాలు మాత్రమే చేసి శస్త్రచికిత్స చేసి పాడైపోయిన మూత్రపిండాన్ని తొలగించాం. ఈశస్త్ర చికిత్స చేయడానికి చాల కష్టమైంది ఎందుకంటే రెండు కిడ్నిలు ఒకదానితో ఒకటే అత్తుకుని ఉన్నాయి. దీని వల్ల పై కిడ్ని తీసేటప్పుడు కింద కిడ్నికి ప్రమాదం జరగకుండా తొలగించాలి. అదికూడ లాప్రోస్కోపి తో కాబట్టి ఇంకా జాగ్రత్తగా చేయాల్సి వచ్చిందని డా.మనోజ్ కుమార్ తెలిపారు. ఇప్పుడు కిందివైపు ఉన్న మూత్రపిండం ఇప్పుడు బాగ పనిచేస్తుంది. చిన్నారి ఇప్పుడు పూర్తిగా కోలుకొని చురుగ్గా ఉందని డా.మనోజ్‌కుమార్ తెలిపారు.

## ఇసుక రీచ్‌లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సృజన



**సిబెళగల్,మే20,ప్రభాతవార్త:** సిబెళగల్ మండలంలోని తుంగభద్ర నది తీరాన ఉన్న గ్రామాల్లోని ఇసుక రీచ్‌లను, ర్యాంపులను జిల్లా కలెక్టర్ సృజన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా మండల పరిధిలోని ఈర్లదిన్నె, పల్‌దొడ్డి గ్రామాల్లోని తుంగభద్ర నది తీరాన ఉన్న ఇసుక రీచ్‌లను కలెక్టర్ తనిఖీ చేసి అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా, భారీ యంత్రాలతో ఇసుకను తవ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అలాగే మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, రెవెన్యూ డివిజన్ అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, కర్నూలు మైనింగ్, రెవెన్యూశాఖల అధికారులు, మండల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొనా న్నరు.

# కోడి మాంసం ధర ఎంది ఇంత పెరిగింది...?



**నంద్యాల విద్య, మే 20, ప్రభాతవార్తః** సగటు సామాన్యజీవి ఈసమాజంలో బ్రతకడం కష్టం అవుతుంది.రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యుడి బ్రతుకు భారమైపోయింది. పచ్చడి మెతుకులతో కాలం వెల్లదీస్తున్న సామాన్యుడు వారానికి ఒకరోజైన మాంసం తిందామంటే కోడికూర ధర సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది.-మాంసం ప్రియులకు ఇది నిజంగా చేదు వార్త. ఎందుకంటే చికెన్ ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఉత్పత్తి తగ్గిపోవడం, కొనుగోళ్లు పెరగడం ధరలు పెరుగుదలకు ఈ పెంపుకారణమయింది. చికెన్ ధర గత నాలుగు రోజుల నుంచి రూ. 200 నుంచి రూ.250కి పెరిగి నేటికి రూ.310లకు చేరుకుంది. కడుపునిండా చికెన్ తినాలంటే బేబు కాస్త ఖాళీచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత కొద్ది రోజులుగా కొండెక్కి కూర్చున్న చికెన్ ధరలు వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. మరో కొద్ది రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని వ్యాపారులు అంటున్నారు. మండుతున్న ఎండలు, వాతావరణంలో మార్పు కారణంగా కోళ్ళ ఉత్పత్తి బాగ తగ్గిపోయింది. ఇక నాటుకోడి పరిస్థితి చూస్తే రేట్లు విఫరితంగా ఉన్నాయి. వాటి ధర కేజి రూ.600 నుంచి రూ.700ల వరకు మార్కెట్‌లో పలుకుతుంది. ఈధరల నియంత్రణకు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన ్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల షెడ్యూల్‌లో అధికారులు తలమునకలై ఉండడం వల్ల వ్యాపారస్థులు కుమ్మకై రేట్లను విఫరీతంగా పెంచుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈపరిస్థితి జూన్ నెలాఖరు వరకు కొనసాగుతాదని వ్యాపారస్థులు పేర్కొంటున్నప్పటికి ఎండాకాలంలో సహజంగా కోళ్ళ ఉత్పత్తి తక్కువగా ఉండి రేట్లు పెరగడం సహజమే. వాతావరణ పరిస్థితులు మారిన కారణంగా వర్షాలు వస్తున్నాయని తెలపడంతో కోళ్ళ ఉత్పత్తి పెరుగుతుందని వ్యాపారస్థులు పేర్కొంటున్నారు.

# నాల్గవసారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం



**పెద్దకడుబూరు,మే 20,ప్రభాతవార్త :** ప్రజాభిమానంతో బాలనాగిరెడ్డి నాల్గవసారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని వైసిపి బిసి సెల్ జిల్లా నాయకులు జాము మూకయ్య అన్నారు. సోమవారం ఆయన పెద్దకడుబూరులో విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఎప్పుడు కుల రాజకీయాలు చేయలేదని పార్టీలు కులాలకు అతీతంగా గత 15ఏళ్లుగా నియోజకవర్గంలో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసిన ఘనత బాలనాగిరెడ్డికే దక్కిందన్నారు. ఆ విశ్వాసంతోనే అన్ని కులాల వారు మే 13న జరిగిన ఎన్నికల్లో అండగా నిలిచారన్నారు. టిడిపి నాయకులు కుల రాజకీయాలు చేసి పబ్బం గడుపుకుంటున్నారని ఆయన విమర్శించారు. జూన్ 4న వెలువడే ఎన్నికల ఫలితాల్లో బాలనాగిరెడ్డి టిడిపి నేత మాధవరం రాఘవేంద్రరెడ్డిపై భారీ మెజార్టీతో గెలిచి వరుసగా నాల్గవ సారి ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టించడం ఖాయమన్నారు. టిడిపి నేతలు కులాన్ని నమ్ముకుని ఎన్నికల్లో పోటీ చేశారని కుల కార్డు పనిచేయలేదని అన్నారు. ఈసారి వైసిపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వస్తే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి మంత్రి పదవి దక్కుతుందన్నారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు,మే20,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)సోమవారంనాడు శ్రీనిలయ అకాడమీ ఆఫ్ కూచిపూడి హైదరబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గణేశస్తుతి,మూషికవాహన,సకలదేవత స్తోత్రం,శివతాండవం,లింగాష్టకం,శివాష్టకం తదితర గీతాలకు గీతా రాజేశ్వరి,కావ్య రామరాజు,మల్లిక,రేవతి,జి.మనస్వి తదితరలు నృత్యప్రదర్శన చేసారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# గోసంరక్షణ నిధికి దాత లక్ష విరాళం



**శ్రీశైలంప్రాజేక్టు,మే20,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ పథకానికి విరాళంగా కీ.శే.ఎం.గోపాలరెడ్డి జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు గొసంరక్షణ నిధికి సోమవారంనాడు రూ.1,00,000/-లను విరాళంగా పర్యవేక్షకులు మదుసుధన్‌రెడ్డికి విరాళమును అందజేసారు.కాగా విరాళం అందజేసిన దాతను దేవస్థానం తరుపున శేషవస్త్రాలతో సత్కరించి విరాళపు రశీదు,దృవపత్రం,లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

# ఆర్ధిక సహాయం పిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు అందజేత



**శ్రీశైలంప్రాజేక్టు,మే20,ప్రభాతవార్త :** శ్రీశైలందేవస్థానంలో కాంట్రాక్టు పద్దతిన ఎలక్ట్రిషన్‌గా విధులు నిర్వర్తిస్తు 2013 వ సంవత్సరంలో విధ్యుత్‌ఘాతంకు మరణించిన ఎస్.అనిల్‌కుమార్ వారి కుమార్తె ఎన్.లక్ష్మిసువిధ వారికి ఆర్ధిక సహాయంకు సంబందించిన మెచ్యూర్ అయిన పిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను శ్రీశైలందేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు కార్యలయంలో వారికి అందజేసారు.అప్పట్లో దేవస్థానం తరుపున రూ.2లక్షలు,దేవస్థానం సిబ్బంది తరుపున ఒక్కరోజు జీతం రూ.2,78,434/-లు వెరసి మొత్తం 4,78,434/లు వారి కుమార్తె అయిన ఎన్.లక్ష్మిసువిధ పేరుతో ఏపిజిబి నందు పిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో జమ చేయడం జరిగింది.కాగా సోమవారంనాడు అ పత్రాలను వయస్సు రిత్యా మేజర్ అవ్వడంతో డిపాజిట్ పత్రాలను ఈఓ అమెకు అందజేసారు.ఈ కార్యక్రమంలో దివంగత అనిల్‌కుమార్ సతిమణి,గుణాంక విభాగం పర్యవేక్షకులు పి.ఉమేష్,ఎలక్ట్రికల్ విబాగపు ఇంచార్జ్ డిఈఈ పి.వి.సుబ్బారెడ్డి తదితర సబ్బంది పాల్గోన్నారు. ఆలయ విభాగంలో కాంట్రాక్టు విధానంలో భజంత్రిగా విధులు నిర్వర్తిస్తున్న ఎ.డి.వి.లక్ష్మయ్య గుండేపోటుతో నవంబర్ నెల 2023 వ సంవత్సరంలో మరణించడం జరిగింది.కాగా వారి కుటుంబానికి ఆర్ధిక సహాయంగా ఆదివారంనాడు శ్రీశైలందేవస్థానం నందు పనిచేయుచున్న ఒప్పంద మరియు పొరుగుసేవల సిబ్బంది వారి నెలవారి జీతం నుండి ఒకరోజు వేతనం మొత్తాన్ని రూ.2,51,339/లను చెక్కు రూపంలో అందజేసారు.ఈ మేరకు సంబందిత చెక్కులను మరణించిన ఉధ్యోగి భార్య డి.వెంకటలక్ష్మమ్మకు ఈఓ డి.పెద్దిరాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

# ప్రజా ఆరోగ్యాలతో చెలగాటం..

## :- శుద్దికాని నీరు అందిస్తున్న అధికారులు

## :- కాలం చెల్లిబట్టిన మందులు అందిస్తున్న వైద్యులు

**ఆదోని,మే 20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇస్వి గ్రామంలో శుద్ధి కాని నీరు తాగి దాదాపు 30మంది దాకా అనారోగ్యంతో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు. మరోవైపు గ్రామంలో రోగులకు కాలం చెల్లిన మందులను అందించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజా ఆరోగ్యాలపై ప్రభుత్వం ఇంత చిన్న చూపు చూస్తుందని ఆ గ్రామస్తులు మండిపడుతున్నారు. అధికారుల వైఫల్యం వల్లే శుద్ధి కాని నీరు కాలం,చెల్లిన మందులు అందుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# అర్హులందరికి ఇన్‌పుట్ సబ్సీడీ అందుతుంది..

## :- ఏఓ అశోక్‌కుమార్‌రెడ్డి

**ఆదోని,మే 20,ప్రభాతవార్త :** 2023సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం నుంచి అందే ఇన్‌పుట్ సబ్సీడీ అర్హులందరికి అందుతుందని ఎవ్వరు అధైర్య పడొద్దని ఏఓ అశోక్‌కుమార్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 21993మంది రైతులు ఉన్నారని ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇన్‌పుట్ సబ్సీడీ నియోజకవర్గానికి మొత్తం రూ.30,77,18,790ల ఇన్‌పుట్ సబ్సీడీ రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని ఇప్పటివరకు కొంతమంది రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యిందని మిగతా వారి ఖాతాలో కూడా డబ్బులు జమవుతాయని ఎవ్వరు అధైర్య పడొద్దని తెలిపారు.

# శ్రీ మద్దిలేటిలక్ష్మినరసంహిస్వామి ఆలయంలో నిర్మాణ పనులను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్



**బేతంచెర్ల,మే20,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి ఆలయ ఆవరణంలో జరుగుతున్న నిర్మాణ పనులను దేవాదాయశాఖ సీజీఎఫ్ సెక్షన్ అసిస్టెంట్ కమిషనర్ జ్యోతి సోమవారం పరిశీలించారు. ఆమెతోపాటు పలువురు దేవాదాయశాఖ ఉన్నతాధికారులు ఆలయ పనులను పరిశీలించడం జరిగింది. వారికి ముందుగా ఈవో రామాంజనేయులు, ఆలయ చైర్మన్ రామచంద్రుడు, అర్చకులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయానికి భవిష్యత్తులో వచ్చే భక్తులకు తగిన విధంగా అభివృద్ధి చేస్తామని వారన్నారు. నిర్మాణ పనుల్లో పలు సూచనలు చేయడం జరిగింది. ఆమెతోపాటు రవి, ఉమా, సతీష్, గంగయ్య తదితరులు ఉన్నారు.

# వేరుశనగ కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి

## :- ఏఓ పవన్ కుమార్



**తుగ్గలి,మే 20,ప్రభాతవార్త :** 2024 ఖరీఫ్ సీజన్‌కు గాను రాష్ట్ర ప్రభుత్వం రాయితీతో అందిస్తున్న వేరుశనగ విత్తనాల కొరకు రైతులు రైతుభరోసా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. అందులో భాగంగానే మండల కేంద్రమైన తుగ్గలిలో ఆయన వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులతో నగదును కట్టించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలానికి 2650క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు మంజూరు కావడం జరిగిందన్నారు. క్వింటం వేరుశనగ ధర రూ.9500లకు గాను 40శాతం సబ్సీడీ పోను రైతులు రూ.5700లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులుందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సిబ్బంది స్రవంతి,చైతన్య,లోహిత్‌లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు జాహీద్‌కు నివాళి



**బనగానపల్లె,మే20,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బనగానపల్లె అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు జాహీద్ బెన్ మహమ్మద్ అకాల మరణం చెందాడు. అందుకు సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి శ్రద్దంజలి ఘటించి పార్టీకి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్బంగా బి.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా పనిచేసినటువంటి జాహీద్ బెన్ మహమ్మద్ అకాల మరణం చెందడం బీజేపీకి తీరనిలోటని ఏర్పడడమే కాక నాకు మంచి మిత్రుడిని కోల్పోవడం దురదృష్టకరమని తెలిపారు. అలాగే బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో అందరికి కలిసిపోయేవాడని ఆయన గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు అందరికి 40 రోజులు భోజనాన్ని పార్టీ తరుపున బివి సుబ్బారెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపికి షాక్ ఇవ్వబోతున్న బిసిలు



**పెద్దకడుబూరు,మే 20,ప్రభాతవార్త :** త్వరలో విడుదలయ్యే ఎన్నికల ఫలితాల్లో మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్న బిసిలు వైసిపి పార్టీకి షాక్ ఇవ్వబోతున్నారని 35వేల మెజార్టీతో టిడిపి బిసి నేత మాధవరం రాఘవేంద్రరెడ్డి ఎమ్మెల్యేగా గెలుస్తారని టిడిపి బిసి యువ నాయకులు తలారి అంజి,మీసేవ ఆంజనేయులు,మల్లికార్జునలు అన్నారు. సోమవారం పెద్దకడుబూరులో విలేకర్లతో వారు మాట్లాడుతూ మే 13న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలంతా ఒక తాటిపైకి వచ్చి రాఘవేంద్రరెడ్డికి అండగా నిలిచారని త్వరలోనే రిజల్ట్ చూడబోతున్నారని వైసిపి పాలనపై ప్రజలకు విసుగు వచ్చిందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారు కాబట్టే బిసి నేతకు ఓట్లు భారీగా పోలయ్యాయని ఈసారి ఎమ్మెల్యేకు ఓటమి తప్పదన్నారు. లేక లేక బిసిలకు వచ్చిన అవకాశాన్ని బిసిలు సద్వినియోగం చేసుకున్నారని మొట్టమొదటిసారిగా ఓ బిసి నేత అసెంబ్లీకి వెళుతున్నారని ఇది జరిగి తీరుతుందన్నారు. వైసిపి నాయకులకు ఓటమి భయం పట్టుకుందని మండలంలో కానీ నియోజకవర్గంలో కానీ ఎన్నడూ లేనివిధంగా భారీగా నమోదైన పోలింగ్ శాతం తమ పార్టీకి అనుకూలంగా మారిందన్నారు. జూన్ 4న టిడిపి జెండా ఎగరడం ఖాయమని ఇందుకు టిడిపి కార్యకర్తలు సంబరాలకు సిద్దం కావాలని కోరారు.

# ఘనంగా జూ.ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు



**హొళగుంద,మే 20,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని శ్రీ సాయిబాబా దేవాలయం నందు జూనియర్ ఎన్‌టిఆర్ 41వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జూనియర్ ఎన్‌టిఆర్ అభిమానులు కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని జై ఎన్‌టిఆర్..జై ఎన్‌టిఆర్..అంటూ నినాదాలు చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు కేక్ కట్ చేసి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్‌టిఆర్ అభిమాని ఎస్‌కె గిరి,షెక్షావలిలు మాట్లాడుతూ జూనియర్ ఎన్‌టిఆర్ సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అలాగే సినీ రంగంలో తనముద్ర వేసుకున్నారన్నారు. ఎన్‌టిఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందమూరి,జూనియర్ ఎన్‌టిఆర్ అభిమానులు వీరేష్,మల్లయ్య,మంజు,నాగరాజు,మరిమల్ల,వెంకటేష్,మల్లి,సిద్దప్ప,రవి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు



**దేవనకొండ,మే 20,ప్రభాతవార్త :** ప్రముఖ సినీ నటుడు,జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు దేవనకొండలోని ఎర్రగోటి వీధి నందు సోమవారం ఎన్‌టిఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో జూనియర్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు చాంద్ భాషా,తెదేపా నాయకులు శాంతికుమార్,వీరాంజి,నరేంద్ర,రాము,శివ,రాఘవేంద్ర,సూరి,మధు తదితరులు పాల్గొన్నారు. తమ అభిమాన నటుడు జూనియర్ ఎన్‌టిఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు



**బనగానపల్లె,మే20,ప్రభాతవార్త:** బనగానపల్లె శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఈ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శాఖ గ్రంథాలయాధికారి బషీర్ అహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి బషీర్ అహమ్మద్ మాట్లాడుతూ ఈ తరగతులు మే 15వ తేది నుండి జూన్ 7వ తేది వరకు ఉదయం 8గంటల నుంచి 11.30గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరిచేలా తమ పిల్లలను గ్రంథాలయాలకు పంపించి తద్వారా పిల్లలకు పఠనాశక్తిని పెంపొందించుకుని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుకొనుటకు తల్లిదండ్రులు సహకరించాలని ఆయన తెలిపారు. ఇక్కడ పిల్లలకు ఉచితంగా ఇంగ్లీష్ గ్రామర్ నేర్పించుటకు ఉపాధ్యాయుడు అందుబాటులో ఉన్నారని కావునా తమ పిల్లలను ఇంగ్లీష్‌లో ప్రావీణ్యత పొందుటకు గ్రంథాయాలనికి పంపేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అలాగే తమ పిల్లలకు రూ.50లతో గ్రంథాలయంలో సభ్యత్వంను ఇప్పించి పుస్తకాలను ఇంటికి తీసుకువెళ్లి చదువుకునేలా శాశ్వత సభ్యత్వంను ఇప్పించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు చిన్న చిన్న కథలు చెప్పించడం, చదివించడం మరియు మానసిక వికాసానికి క్యారమ్స్, చెస్ తదితర గేమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీరాములు మరియు బాలికల హైస్కూల్ ఉపాధ్యాయుడు శివరామ్ పాల్గొంటారన్నారు. అలాగే వక్తలతో కూడా ఉపన్యాసాల ద్వారా పిల్లల్లో సృజనాత్మక శక్తిని పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కావునా ఈ కార్యక్రమానికి పురప్రముఖులందరూ కూడా తమ తమ పిల్లలను గ్రంథాలయానికి వచ్చేలా ప్రోత్సహించాలని గ్రంథాలయాధికారి బషీర్ అహమ్మద్ తెలియజేశారు.

# బుక్కాపురము వద్ద ప్రమాదముమానవత్తం వికసించిన వేళ

## 108కి ఫోన్ చేసిన స్పందన కరువు

**నంద్యాల, మే 20,ప్రభాతవార్తప్రతినిది :** రోడ్డు మీద ఏదైన ప్రమాదము జరిగితే దానికి సలాక్షణ కారణాలు ఉంటాయి కోర్టులు కేసులు అని సంఘటనను చూసిన వారుఏ కూడా మాకెందుకు అని వెళ్లి పోతారు.కాని సోమవారము రాత్రి బుక్కాపురము వద్ద మహిళ రోడ్డు ప్రమాదమునకు గురి కాగా ఓ వ్యక్తి చలించి 108 ఫోన్ చేసిన స్పందించిక పోవడముతో సూ్కటరు కింద ఇరుకున్న అమెను బయటకు తీసి హక్కున చేర్చుకుని అంబులెన్సున్‌కు ఫోన్ చేసని స్పందన కరువు కావడముతో తానే అన్ని అయిన అవ్యక్తి మానవత్వానికి జోహార్లు పూర్తి వివరాలోకి వెళ్లితే మహానంది మండలం బుక్కాపురము గ్రామం వద్ద స్కూటరు మీద వస్తున్న ప్రమాదము చోటు చేసుకోవడముతో ఓ మహిళ తీవ్రంగా గాయాల పాలు అయింది.దీనికి గమనించిన గ్రామస్తులు 108కు ఫోన్ చేయగా స్పందించనట్లు సమాచారము. మహానంది నుండి స్కూటరుపై ఒక మహిళ నంద్యాలకు వస్తుండగా బుక్కాపురము వద్ద ఉన్న పెట్రోలు బంకు వద్ద స్పీడు బ్రేకుల వద్ద అదపు తప్పి ఎగిరి పడటము జరిగింది.దీనితో అక్కడున్న గ్రామస్తులు 108కు ఫోన్ చేయగా ప్రస్తుతము అందుబాటులో వాహనము లేదు. వేరొక చోట నుండి రావాలి ఇంతకి అమెకు మీరు ఏమౌతారని ఎదురు ప్రశ్న వేశారని తెలుస్తోంది.అయితే 108 అంబులెన్సు కొద్దిసేపటి తర్వాత అదేదారిలో వెల్లినట్లు చెబుతున్నారు.

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**బనగానపల్లె,మే20,ప్రభాతవార్త:** నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న రౌడీషీటర్లను నందివర్గం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ పి.తిరుపాలు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. జూన్ 4వ తేదిన ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ఆయా గ్రామాలు పలుకూరు, రామతీర్థం, బీరవోలు, నందివర్గం, టంగుటూరు, రామకృష్ణాపురం ఆయా గ్రామాల్లో ఉన్న రౌడీషీటర్లను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ సోమవారం కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఎస్ఐ తిరుపాలు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు ముందస్తుగా జూన్ 4వ తేదిన జరగబోయే కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పాల్పడకుండా ఉండేందుకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. రౌడీషీటర్లు ఏదైనా అల్లర్లు సృష్టించిన, వివాదాలు కలిగించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించడం జరిగింది.

# నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం



**బనగానపల్లె,మే20,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బనగానపల్లె డిపో మేనేజర్ కె.రవికిషోర్ తెలిపారు. సోమవారం డిపో మేనేజర్ రవికిషోర్ మాట్లాడుతూ బనగానపల్లె డిపో పరిధిలో ప్రజా రవాణా సమస్యల పై ఫిర్యాదు చేయాలనుకుంటే నిర్ణీత సమయంలో 9959225802కు ఫోన్ చేసి సమస్యలను చెప్పాలని ఆయన సూచించారు.

## టీడీపీ అభ్యర్థి గెలవాలని.....
## ఉరుకుందకు పాదయాత్ర



**కౌతాళంరూరల్, మే20, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి గెలుపు కోసం దాదాపు 45 మంది నాయకులు, కార్యకర్తలు సోమవారం పాదయాత్రగా ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయానికి తరలివెళ్లారు. దాదాపు 140 స్థానాల్లో టీడీపీ విజయం సాధించాలని సూర్య యూత్, ఉలిగయ్య ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు కౌతాళం నుంచి 5 కి.మీ. పాదయాత్ర చేసి నారా చంద్రబాబునాయుడు సీఎం కావాలని ఆశిస్తూ ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు రామాంజనేయులు, కురువ వీరేష్, నరసింహామూర్తి, మూకన్న, లింగన్న, తాయన్న, రాజు, నభి, గురుస్వామి, మల్లయ్య, బద్రి, హనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండురంగ స్వామి కళ్యాణము



**కోవెలకుంట్ల మే20, ప్రభాతవార్త;** పట్టణ ప్రజల అరార్థ్య దైవమైన పాండురంగ స్వామి కళ్యాణము సోవారమే తెల్లవారు జామున అత్యంత వైభవముగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవిలను స్వామికి ఇచ్చి కళ్యాణము చేశారు. అనంతరము భక్తుల సందర్శణము కోసం పాండురంగ స్వామినిసతీసమేతముగా పట్టణ పురవీదుల్లో విహారి ంప చేశారు దీనితో పట్టణంలోని ప్రజలు స్వామి వారికి పూజలు చేసి కన్నులారా చూసి తరించారు.

## దళిత కాలనీల్లో హిందూ
## వైద్యులు ఉచిత వైద్యసేవలందించాలి




**కర్నూలు విద్య, మే 20, ప్రభాతవార్త:** దళిత కాలనీల్లో హిందూ వైద్యులు ఉచిత వైద్యసేవలు అందించాలని హిందూ వైద్య బంధువుల సమావేశంలో కేంద్రీయ సంయుక్త మహామంత్రి స్థాణుమాలయన్ అన్నారు. ఈసందర్భంగా సోమవారం మాడ్రన్ ఐ హాస్పటల్స్ అండ్ రీసర్చ్ సెంటర్ గాయత్రి ఎస్టేట్ కర్నూలు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏవ్వరికైనా ప్రాణం పోయగల సమర్థత కలిగిన ఏకైక సేవా వృత్తి వైద్యం మాత్రమే అటువంటి వైద్యవృత్తిలో ఉన్న మీరందరు దేవుళ్ళతో సమానమని అందుకే వైద్యోనారియణో హరి అని అంటారని తెలియజేశారు. ఈనాడు వైద్యం చాల ఖరీదైన వ్యవహారమయిందని దీని కోసం పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అటువంటి పేదలు, దీన దళితులు నివసించే చోట్ల కనీసం నెలకు ఒకసారైనా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం దా ్వరా హిందూ వైద్యులు సామాజిక స్పృహకలిగి ఉండాలని ఉచిత వైద్యసేవలు అందించాలని పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ గురించి మాట్లాడుతూ సేవ సురక్ష, సంస్కార్ అనే ధ్యేయం వ్యాఖ్యాలు అనుసరించి విశ్వహిందూ పరిషత్ పనిచేసే సామాజిక ధార్మిక సంస్థ అని పరిషత్‌లో చాల బాగాలు పనిచేస్తున్నాయని యువకుల కోసం బజరంగదళ్, యువతుల కోసం దుర్గావాహిని, మాతృమూర్తుల కోసం మాతృశక్తి, సేవా వంటి 16 విభాగాలు పనిచేస్తున్నాయని తెలిపారు. కార్య క్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, సహకార్యదర్శి ప్రాణేష్, కోశాధికారి సందడి మహేశ్వర్, జిల్లా అధ్ యక్షులు గోరంట్ల రమణ, మోడరన్ ఐ హాస్పిటల్ అధినేత రాజశేఖర్ జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్ గోవిందరాజులు, గిరిబాబు, అయోధ్య శ్రీనివాసులు, ఉపేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని అధిగమించేందుకు
## యోగా సాధన ఉపకరిస్తుంది



ఫోటో 20, ఎన్‌డిఎల్ 07: యోగా సాధనలో పాల్గొన్న విద్యార్థులు

**కర్నూలు నూ ్యసిటి, మే 20, ప్రభాతవార్త:** ఒత్తిడిని అధిగమించేందుకు విద్యార్థులకు యోగా సాధన ఉపకరిస్తుందని రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాశ్ శెట్టి అన్నారు. సోమవారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కర్నూలు నగర పాలక సంస్థ అధ్వర్యంలో జోహరాపురంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న వేసవి యోగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిదిస్తుందన్నారు. అనంతరం చిన్నారులకు కర్నూలు జిల్లా యోగ సంఘం అధ్వర్యంలో పౌష్టికాహారాన్ని అందజేశారు.

## ఈ నెల 22న
## వేరుశనగ విత్తన పంపిణీ

**మద్దికెర, మే 20, ప్రభాతవార్త**

మద్దికెర మండలంలో వేరుశనగ విత్తన పంపిణీ విత్తనాల పంపిణీ కొరకు ఆర్‌బికె నందు రైతుల యొక్క వివరాలను రిజిస్ట్రేషన్ చేస్తున్నామని ఏఓ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 22న బుధవారం నుండి ప్రతి ఆర్‌బికె నందు విత్తనాల పంపిణీ చేయబడునని ఒక క్వింటానికి ధర రూ.9500లు 40శాతం సబ్సిడీ కింద వేరుశనగ కె6విత్తనాలు ఇవ్వబడునని తెలిపారు. రైతు రూ.5700లు కట్టాలని మిగిలిన రూ.3800 సబ్సిడీ కింద పోతుందని కావున రైతులు మీ ఆర్‌బికె నందు మీ యొక్క ఆధార్,పొలం పాస్‌పుస్తకం,మొబైల్ నంబర్ తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**కౌతాళంరూరల్, మే20, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో సోమవారం సినీ నటుడు జూనియర్ ఎన్‌టీఆర్ జన్మదిన వేడుకలను అభిమానులు, అభిమాన సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను జూనియర్ ఎన్టీఆర్ మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సినీ ఇండస్ట్రీలో అంచలంచెలుగా ఎదుగుతూ స్వశక్తితో ఎదిగిన నటుడు జూనియర్ ఎన్టీఆర్ అని చెప్పారు. మరిన్ని మంచి చిత్రాలు తీయాలని, ప్రేక్షకులు ఆదరించాలని కోరారు.

## ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు అనుసరించాలి



**కొత్తపల్లి,మే20,ప్రభాతవార్త :** ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు అనుసరించాలని కొత్తపల్లి ఎస్ఐ హరిప్రసాద్ అన్నారు.ఆయన సోమవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో జూన్ 4న సార్వత్రిక ఎన్నికల పలితాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పుట్ పెట్రోలింగ్ కార్యక్రమం నిర్వహించారు పోలిస్‌లు అందించే సేవలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల పలితాల కౌంటింగ్‌కు అసన్నమవుతున్న వేళ గ్రామాలలో ప్రజలందరు ఎన్నికల నియామావళిని దృష్టి లో ఉంచుకొని అల్లర్లకు,ఘర్షణలకు,గోడవలకు పోకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు.ఎవరైన అల్లర్లకు,ఘర్షణలకు,గోడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. పుట్ పెట్రోలింగ్‌లో జరుగుతున్న సమయంలో రహదారి నియమాలు పాటించని ద్విచక్ర వాహనదారులకు కౌన్సె లింగ్ ఇచ్చారు. పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపికి 20కంపెనీల పారామిలిటరీ బలగాలు



**నంద్యాల, మే 20,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో ఎని ్నకల అనంతరము జరిగిన అల్లరుల దృశ్యము కేంద్ర ఎన్నికల సంఘం అలర్టు అయింది. ఇంకా అల్లర్లు ఎక్కువ అవుతాయని ఉద్దేశ్యముతో ఏకంగా 20కంపెనీల పారామిలిటరీ బలగాలను పంపడము జరిగింది. వారిని ఎపిలో అదికముగా అల్లర్లు జరిగిన జరుగుతాయాని బావించే చోట్లకు ముఖ్యంగా పల్నాడు, రాయలసీమ జిల్లాలకు వీరిని పంనపే అలోచనలు ఎన్నికల కమీషన్ ఉన్నట్లు సమాచారము రాయలసీమలోని నంద్యాల జిల్లాలోని అళ్లగడ్డ, బనగానపల్లె నియోజక వర్గాలకు వీరిని అదిక మొత ్తం పంపే యోచనములో ఉన్నట్లు సమాచారము.జూన్ 4వ తేది తర్వాత ఈ అల్లర్లు ఇంకా అదికము అవుతాయని రిపోర్టు అందుకున్న కేంద్ర ఎన్నికల సంఘం ఈ 20కంపెనీల పారామిలిటరీ బలగాలను పంపింది.

## ఆదోని నుంచి రౌడూరు వరకు బస్సును నడపాలి




**కౌతాళంరూరల్, మే20, ప్రభాతవార్త;** ఆదోని నుంచి ఎరిగేరి, బదినేహాల్ మీదుగా రౌడూరు వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును నడపాలని సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కె.మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని చాలా గ్రామాలకు బస్సు సర్వీసులు లేవన్నారు. ఆర్టీసీ డీఎం బస్సు సర్వీసులను రద్దు చేసి ప్రయివేట్ వాహనాలు (ఆటోలు, టెంపోలు)ను ప్రోత్స హిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఆదోని నుంచి కడితోట, జి.హొసళ్లి, బదినేహాల్ మీదుగా రౌడూరు వరకు 5 సింగిల్స్ బస్సు నడిచేదన్నారు. ఆ బస్సు నడిచేటప్పుడు ప్రయాణికులకు, విద్యార్థులకు, వ్యాపారస్థులకు చాలా అనుకూలంగా ఉండేదన్నారు. బదినేహాల్ వద్ద బ్రిడ్జి వర్షానికి పడిపోవడంతో బస్సు రద్దు చేశరన్నారు. తిరిగి బ్రిడ్జి నిర్మాణణ పూర్తి అయ్యి సంవత్స రమైనా ఆ బస్సు ను పున:రుద్ధరించలేదన్నారు. దీంతో ప్రజలు, విద్యార్థులు ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించాల్సి న పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ డీఎం స్పందించి బస్సు సర్వీసును పున:రుద్ధరించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కన్వీనర్ బి.ఈరన్న, ఉలిగయ్య, వీరయ్యస్వామి, వన్నూర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారి స్థావరాలపై
## పోలీసులు దాడులు

**నందికొట్కూరు,మే 20,ప్రభాతవార్త:** పట్టణంలోని నీలిషికారి పేటలో నాటుసారా తయారి స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి భారిగా బెల్లం ఊటను ధ్వంసం చేసి 30 లీటర్ల నాటుసారాను సీజ్ చేసినట్లుగా పట్టణ సి.ఐ.జి.ప్రకాష్‌కుమార్ తెలిపారు. సోమవారం కారడన్ సర్ ్చలో భాగంగా సారా తయారి సమాచారం అందడంతో కాలనీలోని ప్రతి ఇంటిని తనిఖీ చేశామని ఇళ్ళలో దాచిన సారాను బెల్లం ఊటను పట్టుకోవడం జరిగిందని, ఒక వ్యక్తిని అరెస్టు చేశామని ఎవరైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సి.ఐ.హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిడుతూరు ఎస్సై జగన్‌మోహన్, పోలీసులు పాల్గొన్నారు.



## ఘనంగా జూనియర్ జన్మదిన వేడుకలు



**బేతంచెర్ల, మే 20, ప్రభాతవార్త:** నటుడు జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదినాన్ని పురష్కరించుకొని రా..ఎన్‌ఆర్ యాన్ వెలె ్ఫర్ అసోసియేషన్ అధ్వర్యంలో స్థానిక శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాల నందు పేషెంట్లకు పాలు, బ్రెడ్డులు పంపిణి చేయడం జరిగింది. అసోసియేషన్ ప్రతినిధులు వుశేన్, డిజె మధుల అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మండలంలోని పలువురు జూనియర్ ఎన్‌టిఆర్ అభిమానులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ ఎన్‌టిఆర్ చలనచిత్ర రంగంలో రాణిస్తు తాను సంపాదించిన దాంట్లో పేదలకు పంచిపెడుతూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అతి చిన్న వయసులోనే ఎంతో మంది అభిమానులను కూడగట్టుకున్న జూనియర్ ఎన్‌టిఆర్ స్ఫూర్తితో తాము సమాజసేవలో పాలుపంచుకుంటామని వారన్నారు. ఈకార్యక్రమంలో మధుకృష్ణ, మాస్టర్ వినోద్ తారక్, జాకీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులంతా బడిబాట
## పట్టేందుకు శ్రీకారం - ప్రత్యేక ఉపాధ్యాయులు



**పగిడ్యాల, మే 20,ప్రభాతవార్త :** దివ్యాంగులంతా బడిబాట పట్టేందుకు శ్రీకారం చుట్టామనీ ప్రత్యేక ఉపాధ్యాయులు (ఐఈఆర్‌పిలు) పి.రామకృష్ణయ్య, జి.ఆరుణకుమారి అన్నారు.మండలంలోని వివిధగ్రామాలలోని దివ్యాంగులంతా బడిబాట పట్టించేదిశలో భాగంగా చదువుకు దూరంగా ఉన్న ప్రత్యేక అవసరాల పిల్లలను గురి ్తంచేందుకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామనీ పి.రామకృష్ణయ్య, జి. అరుణకుమారి తెలిపారు. సోమవారం మండలంలోని లక్ష్మాపురం, ప్రాతకోట, ముచ్చుమర్రి గ్రామాలలో సర్వే చేపట్టినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లల్లోఏఒక్క రూ చదువుకు దూరం కాకుండా పాఠశాలల్లో చేర్చి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలన్నీ సద్వినియోగం చేసుకోవాలనీ జూన్ నెల 8వతేదీ వరకు ఇంటింటి సర్వేకొనసాగుతుందన్నారు. తమ పిల్లలను చేర్పించాలనుకున్న వారంతా సమీపంలోని భవిత కేంద్రానికి రావాలనీప్రత్యేక ఉపాధ్యాయులు పి.రామకృష్ణయ్య, జి.అరుణకుమారి కోరారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం
## పనిచేయండి : ఏపిడి పక్కీరప్ప



**తుగ్గలి,మే 20,ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం ఉపాధి పనులు చేసి మంచి వేతనం పొందాలని ఏపిడి పక్కీరప్ప పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మామిళ్లకుంట గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఏపిఓ రామకృష్ణతో కలిసి పరిశీలించి,కూలీలకు ఫారంఫండ్ పనులకు కొలతలు వేసి ఉపాధి కూలీలతో గుణపం పట్టి పని చేశారు. ఈ సందర్భంగా ఏపిడి పక్కీరప్ప మాట్లాడుతూ ఉపాధి పనులను కూలీలు కచ్చితమైన కొలతలతో పనిచేసి ప్రభుత్వం నిర్ణయించిన రోజుకు రూ.300లు వేతనం పొందాలని కోరారు. పనులకు వచ్చిన కూలీలకు మాత్రమే హాజరు వేయాలని అన్నారు. ఉపాధి కూలీలకు పని కల్పించిన భాద్యత మేటీలదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ టిఏ గంగన్న,టిఏలు చంద్రశేఖర్,వెంకన్న,సీనియర్ మేటీలు హనుమంతు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## భాద్యులపై చర్యలు తీసుకోవాలి



**ఆదోని,మే 20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇస్వి గ్రామంలో తాగునీటి కాలుష్యానికి కారణమైన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి ఆదోని అసెంబ్లీ కోకన్వీనర్ నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి నందు తాగునీరు కాలుష్యం వల్ల అనారోగ్యాల బారినపడి చికిత్స పొందుతున్న ఇస్వి గ్రామస్తులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీరాములుతో ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు శుద్ధమైన నీరు అందించడంలో ఘోరంగా విఫలమవుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో దూర దృష్టితో జల్జీవన్ మిషన్ ప్రారంభించినప్పటికీ ప్రతి ఇంటికి మంచినీరు అందించడంలో అధికారులు నత్తనడకగా వేస్తున్నారన్నారు. తాగునీరు కలుషితం కాకుండ చేపట్టాల్సి న జాగ్రత్తలను చేపట్టడం లేదన్నారు. ఇస్వి గ్రామంలో జరిగిన సంఘటనపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి భాద్యులైన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల్లో కూడా తాగునీరు కలుషితం కాకుండ ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముఖేష్,బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్‌కుమార్,బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్,కాశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదవాలి



**హొళగుంద,మే 20,ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదవాలని మన్మంత్ ట్యుటోరియల్ నిర్వాహకులు శ్రీను,సునీల్,రవిబాబులు అన్నారు. పట్టణంలో మన్మంత్ ట్యుటోరియల్ వారు అందించిన స్టడీ ద్వారా ఏపిఆర్‌జెసి నిర్వహించిన పరీక్షల్లో భాగంగా మోక్షిత అనే విద్యార్థిని 150మార్కులకు గాను 110మార్కులు సాధించి అత్యంత ప్రతిభను కనబరిచింది. ఈ మేరకు మన్మంత్ ట్యుటోరియల్ వారు ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో విద్యార్థిని మోక్షిత,తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే అప్పుడు వారు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. ఇందుకు తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## కోడుమూరులో జోరుగా అక్రమ మద్యం అమ్మకాలు

- సమాచారం ఇవ్వండి కట్టడి చేస్తాం - సెబ్ సి.ఐ

**కోడుమూరు,మే 20, ప్రభాతవార్త :** కోడుమూరు సెబ్ సర్కిల్ పరిధిలో అక్రమ మద్యం,నాటు సారా తయారీ దారుల కేంద్రాలపై నిరంతరం దాడులు చేస్తూ ఈ దాడులతో తయారీ దారులు హడలిపోతున్న విషయం తెలిసిందే. అయితే నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో కర్ణాటక,తెలంగాణ మద్యం వ్యాపారాలు జోరుగా సాగడం గమనార్హం. అంతే గాక స్థానిక ప్రభుత్వ మద్యం దుఖాణాలలో పనిచేసే సిబ్బంది నిర్వాహకంతో ఇక్కడి మద్యం రాత్రి వేళల్లో బెల్టు షాపులతో చేతులు కలిపి వారికి భారీగా మద్యంను చేర వేస్తున్నట్లు సమాచారం. ప్రతి రోజు మద్యం షాపులల్లో వచ్చే మంచి బ్రాండ్లను రాత్రి రాత్రికే బెల్టుషాపులకు తరలిస్తూ, షాపుల్లో డిమాండ్లు లేని వాటిని విక్రయిస్తున్నారని మద్యం ప్రియులు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి వ్యాపారాలు కోడుమూరు మండలంలోని ప్రతి గ్రామంలో అక్రమ మద్యం వాపారాలు జోరుగా సాగుతున్నాయని వీటిని నియంత్రించడంలో సెబ్ అధికారులు ఘోరంగా విఫలం చెందారని విమర్శలు గుప్పుమంటున్నాయి. వీటిపై స్థానిక సెబ్ అధికారుల నుంచి ఎలాంటి చర్యలు తీసుకోవ పోవడం వల్ల అక్రమ మద్యం వ్యాపారదారులు కర్ణాకటక,తెలంగాణ మద్యంను ఇక్కడకు తెచ్చి జోరుగా వాప్యారాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

**సమాచారం ఇవ్వండి కట్టడి చేస్తాం :** ఈ విషయంపై స్థానిక సెబ్ అధికారులను వివరణ కోరగా ఎక్కడైనా .. కర్టాటక,తెలంగాణ మద్యంతో పాటు ప్రభుత్వంకు చెందిన మద్యంను అక్రమంగా నిల్వ చేసి వ్యాపారాలు చేసే వారి గురించి సమాచారం ఇవ్వండి వాటిని నియంత్రిస్తామని కోడుమూరు సెబ్ సిఐ రామాంజినేయులు వివరణ ఇచ్చారు. తమకు సమాచారం ఇచ్చే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై ముమ్మర దాడులు

- 1650 లీటర్ల బెల్లం ఊట స్వాదీనం - 15 లీటర్ల నాటు సారా సీజ్



**కోడుమూరు,మే 20, ప్రభాతవార్త :** నాటు సారా తయారీ కేంద్రాలపై సెబ్ అధికారులు దాడులు ముమ్మరం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కోడుమూరు సెబ్ అధికారుల చర్యలు అక్రమ నాటు సారా తయారీ దారులు,అక్రమ మద్యం అమ్మకం దారులకు దడపుట్టిస్తున్నారు. సోమవారం కర్నూలు సెబ్ అడిషనల్ ఎస్పీ నాగరాజు,ఎన్ఫోర్సు మెంట్ సూపరెండెంట్ సూచనల కోడుమూరు సెబ్ సిఐ రామాంజినేయులు,కర్నూలు జిల్లా డి.టీ.ఎఫ్ స్క్వాడ్ సి.ఐ నరసింహనాయుడు వారి సిబ్బందితో కలిసి ముక్కుమ్మడిగా చేపట్టిన దాడులల్లో వెల్దుర్తి మండలంలోని ఎల్.బండ తాండ గ్రామం జరిగిన దాడుల్లో 1650 లీటర్ల బెల్లం ఊట,15 లీటర్ల నాటు సారాను స్వాదీనం చేసుకున్నామన్నారు. ఈ అక్రమ వ్యాపారాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసినట్లు సి.ఐ రామాంజినేయులు తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ సెబ్ సిబ్బంది శంకర్ నాయక్,గోపాల్ నాయక్,వెంకట్రాముడు,కరుణాకర్,షేక్సా వలిలు పాల్గొన్నారు.

## ఎమ్ఆర్పి ధరలకే విత్తనాలు అమ్మాలి-ఏడీఏ



**గోనెగండ్ల మే 20 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని రైతుభరోసా కేంద్రంలో మండల ఎరువుల,విత్తనాల, పురుగు మందుల డీలర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రి,గోనెగండ్ల మండల ఎవో హేమలత హజరైయ్యారు.ఈ సందర్భంగా ఏడీఏ మహమ్మద్ ఖాద్రి మాట్లాడుతూ విత్తన డీలర్లు తప్పనిసరిగా సర్వీస్ సర్టిఫికెట్ అలాగే ఇన్వాస్ లు వచ్చిన ప్రతి విత్తనానికి ఉంచుకోవాలని అన్నారు.అదే విధంగా విత్తనాలు ఎమ్ఆర్పి ధరలకు మించకుండా అమ్మాలని సూచించారు.గోనెగండ్ల వ్యవసాయ అధికారి హేమలత మాట్లాడుతూ విత్తన స్టాక్ రిజిస్టర్లు ప్రతి రోజు అప్డేట్ చేయాలని అన్నారు.స్టాక్ బోర్డు,ధరల పట్టిక ప్రతి రోజు అప్డేట్ చేయాలని తెలిపారు.ఎమ్ఆర్పి ధరలకు మించి అమ్మకాలు చేయరాదని డీలర్లుకు వివరించారు.మార్కెటింగ్ విత్తనాలు అమ్మకూడదని అన్నారు.అలా అమ్మిన వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈసమావేశంలో గోనెగండ్ల మండల డీలర్లు హాజరయ్యారు.

## 50 క్వింటాళ్ల పచ్చిగొట్ట ఎరువు, జీలుగలు మంజూరు



**గడివేముల, మే20, ప్రభాతవార్త;** మండలానికి 50 క్వింటాళ్ల పచ్చిరొట్టె ఎరువులు, జీలుగలు మంజూరైనట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. కేజీ రూ.88 చొప్పున జీలుగ ఉండగా, 50 శాతం రాయితీ పోనూ రూ.44 రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే పిల్లి పెసర కేజీ ధర రూ.134 ఉండగా, పిల్లి పెసరకు రైతులు రూ.67 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రైతు భరోసా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ఆధార్కార్డు, పాసు పుస్తకం జిరాక్స్ కాపీలను తీసుకొని వెళ్లి వేలిముద్ర వేసి విత్తనాలు పొందాలని సూచించారు.

## పెద్దకొట్టాల గ్రామంలో పశువులకు హెచ్ఎస్ వ్యాక్సిన్లు



**నంద్యాల టెక్కె, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్ర పశువైద్య సంచాలకులు ఆదేశాల మేరకు పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తుగా హెచ్ఎస్ (హెమరేజిక్ సెప్టిసిమియా) వ్యాక్సిన్స్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు పశు వైద్యాధికారి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. అందులో భాగంగా సోమవారం నంద్యాల మండల పరిధిలోని పెద్దకొట్టాల గ్రామంలో హెచ్ఎస్ వ్యాక్సిన్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టి పెంపకందారులకు పలు సూచనలు, జాగ్రత్తలు సూచించారు. ఈసందర్భంగా పశు వైద్యాధికారి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పశువులలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు ప్రతి ఏడాది వ్యాక్సిన్లు వేసే కార్యక్రమంను ప్రభుత్వం చేపట్టిందన్నారు. అందులో భాగంగా పశువులకు పాశ్చరెల్లా మల్లోసిడాతో పాటు ఇతరత్రా వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా వ్యాక్సిన్లు వేయడం జరుగుతుందని నంద్యాల మండల పరిధిలోని పెద్దకొట్టాల గ్రామంలో నేడు పశువులకు వ్యాక్సిన్లు వేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సారా విక్రేత అరెస్ట్

**బేతంచెర్ల,మే20,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎం పెండేకల్ వద్ద సారా విక్రయిస్తున్న బోయ రామనాయుడు అనే వ్యక్తిని అరెస్ట్చేసి కేసు నమోదుచేసినట్లు హెడ్కానిస్టేబుల్ మాసుంబాషా సోమవారం తెలిపారు. వివరాల మేరకు వెల్దుర్తి మండలం సిద్దనగట్టు గ్రామానికి చెందిన బోయ రామనాయుడు పెండేకల్ సమీపంలోని మదార్వలి దర్గా వద్ద సారా విక్రయిస్తుండగా దాడిచేసి అతని వద్ద నుండి 20లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి డోన్ కోర్టులో హాజరుపరిచినట్లు హెడ్కానిస్టేబుల్ మాసుంబాషా తెలిపారు.

# నంద్యాల్లో ఓటుపై అనాసక్తి...



- 68,748 మంది ఓటు వేయనివారు

**నంద్యాల విద్య, మే 20, ప్రభాతవార్త:** అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. నంద్యాల నియోజకవర్గంలో ఓటుపై అనాసక్తి చూపడం విశేషం. నియోజకవర్గంలో 2,73,938 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళలు 1,05,391 మంది, పురుషులు 99,744 మంది, ఇతరులు 55 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 2,05,190 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.మిగిలిన 68,748 మంది ఓటు వేయలేదు. ఎన్నికల కమిషన్ అధికారులు ఓటు వజ్రాయుధం అంటూ మీ భవిష్యత్తుకు బంగారు బాట అంటూ మీరు ఎన్నుకునే నాయకున్ని సరైన నాయకున్ని ఎన్నుకోవాలంటూ ఉకుదంపుడు ఉపన్యాసాలు ఇచ్చినప్పటికి ఓటు హక్కును వినియోగించుకోలేకపోవడం వారికి ఎన్ని పనులున్నాయో పాపం అన్న ధ్యాసతో ఓటు వేయకపోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మేధావులు చర్చించుకుంటున్నారు. కొన్ని దేశాల్లో ఓటు విలువ చాల గొప్పదిగా ఉంటుంది. బెల్జియం దేశంలో వరుసగా నాలుగుసార్లు ఓటు వేయకపోతే 10 సంవత్సరాల వరకు ఓటు హక్కు ఉండదు. మొదటి సారి రూ.4 వేలు, రెండవ సారి రూ.10 వేలు జరిమాన వేస్తారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు. ఆదేశంలో 96 శాతం ఓటింగ్ నమోదు అవుతుంది. అస్ట్రేలియాలో ఓటు వేయకపోతే వారం రోజులు జరిమాన చెల్లించాలి అనే నిబంధన ఉంది. సింగపూర్లో ఓటు వేయకపోతే ఓటరు జాబితా నుంచి పేరు తీసివేస్తారు. గ్రీష్ దేశంలో ఓటు వేయనివారికి డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్టు ఇవ్వరు. ఇతర సౌకర్యాలపై అంక్షలు విధిస్తారు. మరి మనదేశంలో కఠినమైన నిబంధనలు వస్తే తప్ప ఓటు హక్కు వినియోగించుకోరేమో అనే సందేహం వెలువడుతుంది.

# పూర్వ విద్యార్థుల కలయిక ఎంతో ఆనందం - ఉపాధ్యాయులు



**బేతంచెర్ల,మే20,ప్రభాతవార్త:** బాల్యంలో 25 సంవత్సరాల క్రితం చదువుకుని వివిధ వృత్తులల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కలుసుకుని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం ఎంతో ఆనందదాయకమని శేషారెడ్డి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.ఆదినారాయణ, వెంకటరెడ్డి, వెంకట్రావు, సురేంద్రనాథ్రెడ్డి, అనిఫ్లు అన్నారు. సోమవారం స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణంలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉపాధ్యాయులను ముందుగా పూర్వ విద్యార్థులు శాలువలు, పూలమాలతో సత్కరించారు. అనంతరం పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ నాడు గురువులు అందించిన విద్యతో నేడు అనేక రకాల స్థాయిల్లో స్థిరపడ్డామని గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము 25 ఏళ్ల క్రితం అందించిన విద్యను సద్వినియోగం చేసుకుని వివిధ స్థాయిల్లో స్థిరపడడం ఆనందదాయకంగా ఉందని వారన్నారు. అలాగే విద్యను అందించిన గురువులను గుర్తు చేసుకుని సత్కరించడం నేటి తరం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. పూర్వ విద్యార్థులు సుమంత్, సయ్యద్ బాషా, సంజీవ, నాగమధు, బాలవెంకటరమణ, దాదావలి, ఖాజా, అనిల్, నాగలక్ష్మి, రాజేశ్వరి, సులోచన, సుభద్ర, గాయత్రి, నీలిమా తదితరులు పాల్గొన్నారు.

# నేను ఏ రెడ్డి దగ్గరికి పోను... తిరునాలకు ముస్తాబు కానీ దేవాలయం

- మాకు ఎలాంటి సమాచారం లేదంటున్న రైతులు

- మాన్యం వేలం పాటలు వాయిదా



**మిడుతూరు, మే20, ప్రభాతవార్త;** నేను ఆ రెడ్డి దగ్గరికి పోను, ఈ రెడ్డి దగ్గరికి పోను. నేను ఏ రెడ్డి ఇంటికి తిరుగుతూ చేతులు పట్టుకోను. నాకు 45 దేవాలయ బాధ్యత ఉంది. నేను ఇక్కడ ఉంటే ఉంటా లేకపోతే లేదు. నేను ఎవరికీ భయపడను. నాకు అయ్యా అంటే పూజారి దిక్కు. మాన్యం వేలంపాటల గురించి రైతులకు సమాచారం ఇవ్వమని పూజారికి చెప్పిన ఆయన నా మాట పట్టించుకోక నాకు టెంకాయ కొట్టాడు. నేను ఏమి చేయలేను అంటూ శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయం ఈఓ అన్న అక్షరసత్యాలు. మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయానికి దాదాపు 117 ఎకరాల మాన్యం భూమి ఉంది. వేలం ఏర్పాటు చేసిన ప్రతిసారి గుత్త రూపంలో లక్షలాది రూపాయలు వసూలు అవుతాయి. ముఖ్యంగా ప్రతి యేడాది శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి తిరుణాల అంగరంగ వైభవంగా జరుగుతుంది. తిరునాలకు ముందు వేసవిలో దేవుని మాన్యం వేలంపాటలు నిర్వహించే ఆనవాయితీ ఉంది. మాన్యం వేలంపాటల ద్వారా వచ్చే డబ్బుతో తిరుణాల కార్యక్రమాలు, పందాలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఈ యేడాది తిరుణాల ఐదు రోజులు ఉండగా మాన్యం వేలం పాటలు నిర్వహించడానికి దేవాలయం ఈవో వెంకటరమణ సిద్ధమయ్యారు. అయితే వేలంపాట నిర్వహిస్తున్నట్లు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు సమాచారం ఇస్తే తాము డబ్బులు చూసుకోవాలి కదా అని ప్రశ్నిస్తున్నారు. ఏదో ఒకరి ఇద్దరికీ చెప్పి వేలంపాట నిర్వహించడం పద్ధతి కాదంటూ రైతులు అభ్యంతరం వ్యక్తం చేశరు. దీంతో వెంటనే స్పందించిన ఈఓ మాట్లాడుతూ నేను ఎవరికీ భయపడను. ఏ రెడ్డి దగ్గరకు పోను, ఎవరి చేతులు పట్టుకోను, వేలంపాట నిర్వహిస్తున్నట్లు రైతులకు సమాచారం ఇవ్వమని పూజారికి చెప్పానని తనదైన శైలిలో బదులిచ్చారు. అందరికీ చెప్పి వేలంపాట నిర్వహించాలని, మేము చెబుతుంటే మేము ఎవరి దగ్గరకి పోనూ అంటూ ఈవో సమాధానం చెప్పడం మేము అడుగుతున్న విషయానికి ఈవో చెబుతున్న విషయానికి సంబంధంలేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తిరుణాల జరుపుకోవడం అంటే అప్పటివరకు ఉన్న బేధాభిప్రాయాలను పక్కకు నెట్టి అందరూ కలిసికట్టుగా ముందుకొచ్చి తిరుణాల కార్యక్రమం నిర్వహిస్తారు. అయితే ఈఓ పొంతనలేని సమాధానాలు చెబుతూ విభజించు పాలించు అన్న రీతిలో సంబంధంలేని విషయాలను తెరపైకి తీసుకొచ్చి సమస్యను జటిలమయ్యేలా ప్రవర్తిస్తున్నాడని పలువురు అంటున్నారు. ముఖ్యంగా ఐదు రోజుల్లో తిరుణాల ఉండగా ఇప్పటివరకు దేవాలయానికి, కోట గోడ ఆవరణకు ఎలాంటి శుభ్రత గానీ, సున్నం వేయడం జరగకపోవడం అసలు తిరుణాల కార్యక్రమాలపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అందరినీ కలుపుకొని తిరుణాల సంబరాలు జరపాల్సిన ఈఓ సంబంధంలేని రెచ్చగొట్టే మాటలతో గందరగోళం సృష్టిస్తున్నాడని విమర్శిస్తున్నారు. తిరుణణల కార్యక్రమాలు, మాన్యం వేలంపాటలతో పాటు దేవాలయానికి సంబంధించిన ఏదైనా గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు, రైతులకు సమాచారం ఇచ్చి చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. మాన్యం వేలం పాటలు తిరునాల ముగిశాక నిర్వహించనున్నట్లు సూచన ప్రాయంగా ఈవో చెప్పారు.

## మండలానికి 200క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు మంజూరు

:- వ్యవసాయ అధికారి వరప్రసాద్



**పెద్దకడుబూరు,మే 20,ప్రభాతవార్త :** మండలానికి 40శాతం సబ్సీడీతో 200క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ సోమవారం విలేకర్లకు తెలిపారు. వేరుశనగ విత్తనాలతో పాటు పెసర,జలుగ విత్తనాలు 50శాతం సబ్సీడీతో రైతులకు ఇవ్వడం జరుగుతుందని వేరుశనగ విత్తనాలు ప్రస్తుతం మార్కెట్ ధర రూ.9500 ఉండగా ప్రభుత్వం తరుపున 40శాతం సబ్సీడీ పోగా రూ.5700లకే వేరుశనగ విత్తనాలు రైతులకు అందిస్తామన్నారు. ఆయా గ్రామాల రైతుభరోసా కేంద్రాల్లో వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తామని ఈ విషయాన్ని ఆయా గ్రామాల రైతులు గుర్తుంచుకోవాలన్నారు. బయట మార్కెట్లో అధిక ధరలకు కొనకుండా ప్రభుత్వం మంజూరు చేసిన నాణ్యమైన సబ్సీడీ వేరుశనగ విత్తనాలు ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపిఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాల గ్రంథాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ప్రకాష్



**పగిడ్యాల, మే 20, ప్రభాతవార్త :**

జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కె. ప్రకాష్ పగిడ్యాల గ్రంథాలయమును సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరమును గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ నిర్వహిస్తున్నారు. విద్యార్థులచేత కథల పుస్తకాలను చదివించారు. "ఆలీబాబ 40 దొంగలు "విద్యార్థుల చేత చదివించి దాని భావనను వివరించారు. ఈనేపథ్యంలో జిల్లా గ్రంథాలయ అధికారి కె.ప్రకాష్ అకస్మికంగా గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. వేసవి విజ్ఞాన శిబిరమునకు వచ్చిన విద్యార్థులను కొన్నిప్రశ్నలు అడిగారు. ఏఏ కథపుస్తకాలను చదువు చున్నారు.ఏయే ఆటలు ఆడుతున్నారు, రోజు జరిగే కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ విద్యార్థులు వేసిన డిజైన్లను గ్రంథాలయ జిల్లా కార్యదర్శికి చూపించారు.ఆయన విద్యార్థులను అభినందించారు. వేసవి శిబిరమునకు విద్యార్థులు ఎక్కువ మంది వచ్చేవిధంగా చూడవలసిందిగా గ్రంథాలయ అధికారిణ కె.మద్ద మ్మకు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సూచించారు. వేసవి విజ్ఞాన శిబిరములో 15మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ; సీఐ

- దుర్వేసి పర్యటించిన పోలీసులు



**గడివేముల, మే20, ప్రభాతవార్త;** ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఎవరైనా అల్లర్లు, గొడవలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నల్లప్ప, ఎస్ఐ. బి.టి.వెంకటసుబ్బయ్య హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం మండలంలోని దుర్వేసి గ్రామంలో పోలీసు సిబ్బందితో కలిసి గ్రామంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో సమావేశమై మాట్లాడారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి మెలగాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడేంతవరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఫలితాలు వెలువడిన రోజు ఎవరైనా గొడవలు, అల్లర్లు సృష్టిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామి అమ్మవార్లకు పల్లకిసేవ



**బనగానపల్లె,మే20,ప్రభాతవార్త:**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమవారం ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా పల్లకి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకి మహోత్సవంను నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్రెడ్డి, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాధ్ శర్మ, చిన్నా, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.